క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..

దమ్మపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు అత్యం శేఖర్ అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శేఖర్ మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామస్తులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయ కమిటీ అధ్యక్షుడిగా వెంకన్న


రామాలయ నూతన కమిటీ సభ్యులు

గుండాల: మండల కేంద్రంలోని రామాలయం అధ్యక్షుడిగా తిరుక్కొవళ్లూరి వెంకటేశ్వర్లు(పట్వారి వెంకన్న) కార్యదర్శిగా యాసారపు సురేష్, కోశాధికారిగా కోడూరి శ్యాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక రామాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులతో పాటు గౌరవ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, ఇల్లందుల అప్పారావు, ఇల్లందుల నర్సింహులు, గౌరిశెట్టి చిన సత్యనారాయణ, తవిడిశెట్టి నాగరాజు, ఈసం పాపారావుతో పాటు మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నష్టపోయిన కుటుంబానికి పరిహారం ఇవ్వాలి..

అశ్వాపురం: ఇటీవల భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రతీ కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ మండల నాయకుడు, మొండికుంట మాజీ ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్ కోరారు. శుక్రవారం ఆయన మొండికుంటలో స్థానికులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వరదలకు కట్టుబట్టలతో బయటకు వచ్చి ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టపోయిన ప్రతీ కుటుంబానికి పరిహారం ఇవ్వాలన్నారు.

వితరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో కారుణ్య అనాథ పిల్లల ఆశ్రమానికి మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరకులు అందజేశారు. స్థానిక మోహన్‌రావు ఆస్పత్రి వైద్యులు గాంధీ కుమార్తె చరణ్య జన్మదినం సందర్భంగా ఆశ్రమానికి రూ.5 వేల సరుకులు అందజేసి చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మురళి పాల్గొన్నారు.

నిరుపేదకు పూర్వ విద్యార్థులు..

అశ్వాపురం: మండల కేంద్రంలోని అశ్వాపురం జెడ్పీ స్కూల్‌లో 2010–11 సంవత్సరం పూర్వ విద్యార్థులు నిరుపేద కుటుంబానికి చెందిన బుడుగుబజార్ గ్రామంలోని తమ చిన్ననాటి స్నేహితురాలు ప్రసన్న తల్లి కాంతమ్మ అనారోగ్యంతో బాధపడుతుండటంతో పరామర్శించి బియ్యం, నిత్యావసర వస్తువులు, నగదు సహాయం అందజేశారు. గాదె శ్రీకాంత్, హేమంత్, దిలీప్, నిఖిల్, సాయిప్రణయ్, నవీన్, సాయి, సిద్దార్థ్, లాలునాయక్, కుమార్, సాయిపవన్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

దుమ్ముగూడెం : మండలంలోని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టంపై ప్రధానోపాధ్యాయుడు పూనెం నరసింహారావు, మిషన్ కో ఆర్డినేటర్ సంతోషి రూప మాట్లాడుతూ.. టోల్ ఫ్రీ నంబర్ 1098 తో ఇబ్బందులను నేరుగా ఫోన్ చేసి సమస్య వివరించవచ్చన్నారు. బాల్య వివాహాలకు పాల్పడొద్దని, ప్రోత్సహించవద్దని అలా చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. సూపర్‌వైజర్ ధనలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్ సూపర్వైజర్ లలిత, ఉపాధ్యాయులు రమేష్, నరేందర్, యంపీ నాయక్, మాలోత్ ప్రతాప్ సింగ్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షుద్రపూజల ఆనవాళ్లతో ఆందోళన

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పాత నారంవారిగూడెంలో గురజాల రమేష్ ఇంటి ఎదుట పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజ చేసిన ఆనవాళ్లు కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఈ పనికి పాల్పడినట్లు తెలుస్తుండగా శుక్రవారం గుర్తించారు. ఏడాది క్రితం కూడా ఇలానే చేశారని.. చేతబడి, క్షుద్రపూజలతో పేరుతో సదరు వ్యక్తులు వ్యవహరిస్తున్నందున తీరుతో ఆందోళనకు గురవుతున్నందున చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

న్యాయం చేయండి..

అశ్వాపురం: ఇటీవల భారీ వర్షాలు వరదలకు మండల పరిధిలోని గొందిగూడెంలో ఇసుక వాగులో గ్రామానికి చెందిన పలువురి ఆటోలు కొట్టుకుపోగా, న్యాయం చేయాలని ఆటో డ్రైవర్లు కోరారు. గ్రామానికి చెందిన కలిబొయిన సందీప్, కాగితాల పుల్లారెడ్డి ఆటోలు దొరకకపోగా ఉదయ్‌భాస్కర్ ఆటో పాడైంది. సబ్సిడీపై ఆటోలు అందజేసి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

మట్టి గణపతికే జై..

- పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న యువకులు
- ఐదేళ్లుగా సొంతగా తయారీ..


మట్టి విగ్రహానికి రంగులు వేస్తున్న సభ్యులు


గతేడాది తయారుచేసిన మట్టి విగ్రహం

కరకగూడెం: వినాయక చవితి వచ్చిందంటే పెద్ద పెద్ద ఆకర్షణీయమైన రంగులరంగుల విగ్రహాలతో కోలాహలంగా మారుతుంది. కానీ పీఓపీ విగ్రహాల నుంచి వచ్చే రసాయనాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయి. మట్టి వినాయకులనే పూజించాలని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నా పీఓపీ విగ్రహాలనే ఎక్కువశాతం ప్రతిష్టిస్తున్నారు. కానీ మట్టి వినాయలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మండలంలోని సమత్ భట్టుపల్లి పంచాయతీకి చెందిన యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి సమత్ భట్టుపల్లి పంచాయతీకి చెందిన 'యంగ్ రైసింగ్ స్టార్ వినాయక కమిటీ' ఆధ్వర్యంలో సభ్యులు పోలెబోయిన అనిల్, మిద్దబోయిన ప్రశాంత్, పూనెం అశోక్, కొమరం అనిల్ ఐదేళ్లుగా మట్టి విగ్రహాలు తయారు చేసి ప్రతిష్టిస్తున్నారు. పెద్ద విగ్రహాలతో పాటు చిన్న విగ్రహాలు తయారు చేసి దగ్గరలోని పాఠశాలలకు ఉచితంగా అందజేస్తున్నారు. మట్టి తీసుకువచ్చి నాలుగు రోజులుగా కష్టపడి విగ్రహాలను తయారు చేస్తారు. ఎవరన్నా అడిగితే ఉచితంగా తయారుచేసి ఇస్తూ పర్యావరణ పరిరక్షణలో తమవంతు కృషి చేస్తున్నారు. ఈ ఏడాది కూడా విగ్రహాలు తయారుచేసి నేడు స్థానిక మండపం వద్ద ప్రతిష్టించి పూజలు చేసేందుకు సిద్ధమయ్యారు.

మట్టి విగ్రహాల పంపిణీ


చంద్రుగొండ: విగ్రహాలు పంపిణీ చేస్తున్న రేంజర్ ఎల్లయ్య


మణుగూరు రూరల్ : మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఏరియా జీఎం రామచందర్



భద్రాచలంఅర్బన్: కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో


భద్రాచలంటౌన్: విద్యార్థులకు పంపిణీ..


దుమ్ముగూడెంలో..

మణుగూరు రూరల్ : మట్టి గణపతి ప్రతిమలకు పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సింగరేణి మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జీఎం కార్యాలయ ఆవరణంలో మట్టి వినాయక ప్రతిమలను ఆయన కార్యాలయ సిబ్బందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎంలు కె.వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, అనురాధ, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి కె.శ్రీనివాస్, పీఏ టు జీఎం రాంబాబు, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి షాబుద్దీన్, మినిస్ట్రియల్, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రగొండ: కొత్తగూడెం అటవీశాఖ ఆధ్వర్యంలో సరఫరా చేసిన మట్టి గణపతి ప్రతిమలను శుక్రవారం రేంజర్ ఎల్లయ్య ఉత్సవ కమిటీ బాధ్యులకు పంపిణీ చేశారు. పత్రి పూజా సామగ్రిని అందించారు. అటవీ సిబ్బంది, కమిటీల బాధ్యులు ఉ‌న్నారు.

భద్రాచలంఅర్బన్: స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ కార్యదర్శి పరిమి సోమశేఖర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులు మారం శ్రీనివాస రెడ్డి, చల్లగుళ్ల నాగేశ్వరరావు, రాంప్రసాద్, నాగేంద్ర, మురళి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల తయారీ పోటీ..

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఎకో క్లబ్, కల్చరల్ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల తయారీ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే జాన్ మిల్టన్ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం 500 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కిరణ్ కుమార్, సుధాకర్, హిమజ, నాగ సమీరా, రాఘుసుమ, శ్రీను పాలొన్నారు.

దుమ్ముగూడెం: కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని లోహిత ఫోటో స్టూడియో నిర్వాహకురాలు పూదోట కృష్ణవేణి పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం మట్టి విగ్రహాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై మట్టి గణపతిలను ప్రతిష్టించుకొని ఈ గణేష్ నవరాత్రులలో విజయవంతం చేసుకోవాలన్నారు.

చవితికి సర్వం సిద్ధం..


అశ్వారావుపేటరూరల్: ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణ

నేటి నుంచి ప్రారంభంకానున్న గణపతి నవ రాత్రులకు సర్వం సిద్ధమైంది. వాడవాడల్లో ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ మండపాలను అందంగా ముస్తాబు చేశారు. ఇప్పటికే వినాయక విగ్రహాలను మండపాల వద్దకు తీసుకెళ్లారు. రోడ్ల వెంబడి వినాయక చవితి పూజకు అవసరమైన సామగ్రి, పత్రి, పూలు విక్రయాలు జోరుగా సాగాయి. – సాక్షి నెట్‌వర్క్


అన్నపురెడ్డిపల్లిలో..


పత్రి కొనుగోలు చేస్తున్న దృశ్యం


మణుగూరు టౌన్: సిద్ధమవుతున్న మండపం

వరద ముంపును రాజకీయం చేయొద్దు


మాట్లాడుతున్న అయోధ్య

మణుగూరు టౌన్: ప్రకృతి ఇంతలా విరుచుకుపడిన చరిత్ర లేదన్న విషయం మరిచి మణుగూరు వరద ముంపును రాజకీయం చేయడం, మాట్లాడటం సరికాదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కట్టు వాగుకు పూడిక తీసి పిచ్చిమొక్కలు తొలగించి, సైడ్ వాల్ నిర్మించాలని, కోడిపుంజుల వాగుకు సింగరేణి మామిడితోట వద్ద కట్టిన లో లెవల్ చప్టా కట్టడం వల్లే ముంపునకు గురైందని వెంటనే హై లెవల్ బ్రిడ్జి కట్టాలన్నారు. వెంటనే కలెక్టర్ ఆ దిశగా చర్యలు తీసుకుని మణుగూరు మున్సిపాలిటీ ప్రజలకు ప్రశాంతతను కల్పించాలని లేకుంటే అధిక వర్షపాతం నమోదైతే మళ్లీ మణుగూరు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. వరద ముంపు నుంచి ప్రజలను కాపాడే విషయంలో కలెక్టర్, ఎమ్మెల్యే పాత్ర అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సంస్థల సేవలు మణుగూరు ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్‌తో పాటు రాష్ట్ర మంత్రులకు వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. నాయకులు పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, సుధాకర్, కుటుంబరావు ఉన్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు


రక్షణ చర్యలు చేపడుతున్న సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నారంవారి గూడెం గ్రామ సమీపంలోగల వంతెన వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎట్టకేలకు రక్షణ చర్యలు చేపట్టారు. వరదలతో వంతెన వద్ద భారీ గండి పడటంతోపాటు బీటీ రహదారి కొద్ది దూరం వరకు కోతకు గురై కొట్టుకుపోయింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి బిట్రా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం గండ్లు పడిన ప్రదేశంలో రక్షణ చర్యలు చేపట్టారు. శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం


మణుగూరు రూరల్: వైద్య శిబిరంలో పరీక్షలు

మణుగూరు రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని మణుగూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ సూచించారు. మండలంలోని వివేకానందనగర్, రిక్షాకాలనీ, గుండుసింగారం, అశోక్‌నగర్, దమ్మక్కపేట, మల్లేపల్లి, పద్మగూడెం, శాంతినగర్ తదితర గ్రామాల్లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శివకుమార్ వైద్యపరీక్షలు చేసి నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం ఏఎన్ఎంలు, ఆశాలు నిర్వస్తున్న జ్వర సర్వే సందర్శించి పర్యవేక్షించారు. వైద్యసిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

చంద్రుగొండ: మండలపరిధిలోని అయ్యన్నపాలెం గ్రామంలో స్థానిక వైద్యశాఖ ఆధ్వర్యంలో ఫ్రైడే – డ్రైడే ను నిర్వహించారు. హెల్త్ వెల్నెస్ సెంటర్ పరిధిలోని బీసీ కాలనీ చేపట్టిన ఈ కార్యక్రమంలో డాక్టర్ తనూజ పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పర్యటించి యాంటీలార్వా, డీ వాటరింగ్‌ను పరిశీలించారు. హెల్త్ సూపర్‌వైజర్లు పూర్ణారావు, బుజ్జమ్మ, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాస్, పుల్లమ్మ, రాధ, ఆశా వర్కర్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో ఇంటి పరిసరాలలో నిల్వ నీటిని పారబోశారు. అనంతరం ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. జ్వర పీడితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రమే రిఫర్ చేయాలని సూచించారు.


చంద్రుగొండ: నిల్వ నీరు పరిశీలన


దుమ్ముగూడెం: నిల్వ నీరు పారబోస్తున్న సిబ్బంది

నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ రాఘవరెడ్డి

మణుగూరు రూరల్: వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమిటీ సభ్యులు ఉత్సవాల నిర్వహణకు ఆయాశాఖల అనుమతులు పొందడంతో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ పి.వెంకటేశ్వరరావు, ఆర్ఐలు లీలావతి, శ్రీనివాస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానికత కోసం ప్రత్యేక చట్టం చేయాలి

దుమ్ముగూడెం: ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఉద్యోగాల కోసం ప్రత్యేక చట్టం చేయాలని ఏటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసం ఆదినారాయణ, పూనెం రమేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు. లక్ష్మీనగరం కె.రేగుబల్లి–1 బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అపక శ్రీనివాసరావు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు యస్.సావిత్రి,సోడి కృష్ణార్జున రావు, యం.శ్రీదేవి, గుండి లత, తెల్లం రామకృష్ణ, తెల్లం సరస్వతి, కొర్స రాజేష్, కుర్సం వినోద్ బాబు, ఉయిక దశమి బాబు, సోయం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కూలిన పూరిల్లు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని గుమ్మడవల్లిలో లక్కి రామచంద్రారావుకు చెందిన పూరిల్లు శుక్రవారం సాయంత్రం వీచిన బలమైన గాలులతో కూలిపోయింది. ఆ సమయాన కుటుంబీకులంతా లోపలే ఉండగా, ఇల్లు వాలిపోతున్న విషయాన్ని గమనించి బయటకు వచ్చారు. కూలీ పనులు చేసుకునే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఆశయాలు సాధించడమే నిజమైన నివాళి

గుండాల: ఆదివాసీల కోసం నిరంతరం పోరాడి అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన జవ్వాజి లక్ష్మీనారాయణ ఆశయాలను సాధించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు అన్నారు. తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి జవ్వాజి లక్ష్మీనారాయణ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూనెం శ్రీను, వజ్జ ఎర్రయ్య, గోవింద నర్సింహరావు, మోకాళ్ల కన్నయ్య, బొబ్బిలి రమేష్, గడ్డం లాలయ్య, బొబ్బిలి నాగేష్, జవ్వాజి జోషి, ఆజాద్, షారోజ్, శ్రీదర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: సామాజిక, వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించడంలో శ్యామల వెంకటరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఎం నాయకులు శ్యామల వెంకటరెడ్డి వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు ఎం.వి ప్రసాద్ రావు, సీతాలక్ష్మీ, శ్రీనివాస్, నకిరికంటి నాగరాజు, ఏ.రత్నం, నారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

జనావాసాల్లో టవర్లు నిర్మించొద్దు..


భద్రాచలంఅర్బన్: వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని జగదీష్ కాలనీలో గృహ సముదాయాల మధ్యలో నిర్మిస్తున్న సెల్ టవర్ పనులను తక్షణమే నిలిపివేయాలని స్థానిక ప్రజలు ఆర్డీఓ దామోదర్‌రావు, స్థానిక పోలీసులకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సారెడ్డి మాట్లాడుతూ... ఇప్పటికైనా ప్రజల మనోభావాలను, అభిప్రాయాలను గౌరవించి అధికారులు ప్రజాప్రతినిధులు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ప్రజా సంఘాల నాయకులు లక్ష్మీ, బోడ మని, నాగమణి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జర్నలిస్ట్ డే


గుండాల: సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

గుండాల: అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారిధి లాంటి వారని సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి, వాసవి క్లబ్ మండలాధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జర్నలిస్టు దినోత్సవం సందర్భంగా మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. క్లబ్ సభ్యులు గౌరిశెట్టి సత్యనారాయణ, నాగరాజు, రాంబాబు, ప్రభాకర్, మానాల ప్రభాకర్, తాటిపల్లి సత్యం, అయితా శ్రీశైలం, నాగమల్లయ్య, శ్రీనివాస్, పూజిత్, వీరన్న, భరత్, పాత్రికేయులు తిరుపతి, పాపాచారి, యాసారపు యాకయ్య, యాకూబ్, సారంగపాని, రంజిత్, వంశి, సత్యం, వీరన్న, శ్రీను పాల్గొన్నారు.


ములకలపల్లిలో..

ములకలపల్లి: మండలంలోని రాజుపేట గ్రామంలో టీడీపీ మండలాధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య స్థానిక విలేకరులను సత్కరించారు. వెంకటేశ్వర్లు, బిక్కుమళ్ల సుధాకర్, విలేకరులు పువ్వాల శ్రీనివాస్, అయితా శేషగిరిరావు, యాదగిరి, కొట్టే శేషు, పాయం నర్సింహారావు, గద్దల రవి పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


అన్నపురెడ్డిపల్లి: సామూహిక అక్షరాభ్యాసం

అన్నపురెడ్డిపల్లి: పోషకాహారంతోనే చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సీడీపీఓ సలోమీ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దిరెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మణుగూరు–1, 3, రాజుపేట–1, 3 అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో పోషణ మాసోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.సుశీల మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పోషణ అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు డి.మల్లేశ్వరి, సుజాత, లక్ష్మీ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: గర్భిణులు, బాలింతలు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్లు రాజేశ్వరి, సుశీల పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిదిలోని సుబ్బారావుపేట, పెద్ద నల్లబల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, వెంకటరత్నం, లక్ష్మీదేవి, మమత, నర్సమ్మ, నాగమణి, జానకమ్మ, నర్సు, విజయశ్రీ, ఏఎన్‌యం సారిక పాల్గొన్నారు.


మణుగూరు రూరల్ : పోషణ ప్రతిజ్ఞ ..


దుమ్ముగూడెం: పెద్దనల్లబల్లి సెంటర్‌లో..